# సింగిల్ పేజీ కథలు

ఆరోజు కార్తీక్, పూర్ణిమ ఫస్ట్ నైట్. ఎన్నాళ్ళుగానో ఎదురుచూసిన మధురక్షణాలు కౌగిట్లో కరిగిపోయే శుభతరుణమది. పున్నమి చంద్రుని కోసం ఎదురుచూసే చాతకంలా పూర్ణిమ కోసం చూస్తున్నాడు కార్తీక్.

అరవిచ్చిన ముద్దమందారంలా అమృత భాండంతో దివి నుండి భువికి దిగుతున్న అప్సరసలా పాల్గాసుతో గదిలోకి అడుగుపెట్టింది పూర్ణిమ. ఆబగా చేతులు చాపాడు కార్తీక్. మధురోహలతో సిగ్గుల మొగ్గయింది పూర్ణిమ.

ఎవరో దబదబ తలుపులు బాదుతున్నారు. తలుపు తీశాడు కార్తీక్. బిత్తరపోయి నిల్చుంది పూర్ణిమ.

''నన్నే మరిచిపోతారా? మిమ్మల్ని సర్వనాశనం చేస్తా. మీ అంతు చూస్తా'' అంటూ హాలులో ఊగిపోతోంది కార్తీక్ తల్లి శారదమ్మ. ఇంట్లోవాళ్లంతా ఆమె చుట్టూ చేరారు. శారదమ్మను శాంతింపచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

''ఏమయిందమ్మా!'' అంటూ తల్లిని పట్టుకున్నాడు కార్తీక్. కొడుకుని చూడగానే నేలపై పడిపోయింది శారదమ్మ.

''ఈమెకు పిట్స్ వచ్చాయండి. మానసికంగా ఏదో బాధపడుతున్నట్టుగా కన్పిస్తోంది. ఈమెకు విశ్రాంతి చాలా అవసరం'' అన్నాడు డాక్టర్. కార్తీక్ పూర్ణిమల ఫస్ట్‌నైట్ కార్యక్రమం వాయిదాపడింది. ఉవ్వెత్తున ఎగిసిపడే కార్తీక్ కోరికలపై నీళ్ళు కుమ్మరించినట్టయింది.

వారంరోజులకు మామూలుగానే తిరగలిగింది శారదమ్మ. జరిగిందంతా తెలిసి చాలా చింతించింది.

''ఈసారి దివ్యమైన ముహూర్తం పెట్టాశానమ్మా. ఏ ఆటంకాలు అడ్డురావు. నా మాట నమ్మండి'' అన్నాడు శాస్త్రి. అనుకున్న ముహూర్తానికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మొదటిసారిలా అట్టహాసంగా లేకపోయినా జరగాల్సిన తతంగాలన్నీ సవ్యంగానే జరుగుతున్నాయి. శాస్త్రులు చెప్పిన ముహూర్తానికే భార్యాభర్తలు గదిలోకి అడుగుపెట్టారు.

తలుపులు మూశారు ముత్తయిదువులు.

హాలులో ట్యూబ్‌లైట్ భళ్ళున పగిలిపోయింది. అందరూ వులిక్కిపడి హాలువైపు చూశారు.

''నన్నే మోసం చేస్తార్రా. మిమ్మల్ని విడిచిపెట్టను'' అంటూ అరుస్తోంది శారదమ్మ. ఆమె విసిరిన ఫ్లవర్‌వాజ్ దెబ్బకే ట్యూబ్‌లైట్ పగిలిపోయింది.

## తీరని కోరిక



గదిలోనుండి కార్తీక్, పూర్ణిమలు రావడం, శారదమ్మ పడిపోవడం, డాక్టర్ ట్రీట్‌మెంట్, శారదమ్మకు విశ్రాంతి. ఫలితం కార్తీక్, పూర్ణిమల మొదటిరాత్రి కార్యక్రమం వాయిదాపడడం. షరా మామూలే.

''పెద్దయ్యగారే అమ్మగారికి పూనారండి. అయ్యగారికేం కోరికలు మిగిలాయో'' అంటున్న నౌకర్ల మాటలు ఎంతవరకూ నమ్మాలో అర్థం కాక తలపట్టుకు కూర్చున్నాడు కార్తీక్.

'విష్‌యు ఎ హ్యాపీ మ్యారీడ్ లైఫ్'' అంటూ ఇంట్లోకి అడుగుపెడుతూనే గ్రీటింగ్స్ చెప్పాడు సుధీర్. పేలవంగా చిరునవ్వు నవ్వుతూ థాంక్స్ చెప్పాడు కార్తీక్.

''తీరిక లేక మీ పెళ్లికి రాలేకపోయాన్రా. అయాం సారీ. ఇక నెలరోజులపాటు మీతో సరదాగా గడపాలని వచ్చేశా. ఇంతకూ మా మరదల్ని చూపిస్తావా లేక నన్నే వెళ్లి పరిచయం చేసుకోమంటావా'' చూపులతోనే ఇల్లంతా వెదుకుతూ అన్నాడు సుధీర్.

''అకస్మాత్తుగా వూడిపడ్డావు. ఈ షాక్‌నుండి తేరుకోలేకపోతున్నా. నీవేమో ప్రశ్నలతో చంపేస్తున్నావు. ఎన్నేళ్లొచ్చినా నీ వాగుడు బుద్ధి మాత్రం పోలేదు'' అన్నాడు నవ్వుతూ కార్తీక్.

''పూర్ణిమా! వీడు మా పెద్దమ్మ కొడుకు సుధీర్. చిన్నప్పట్నించి ఇక్కడే పెరిగాడు. అన్నదమ్ముల్లా కాకుండా స్నేహితుల్లా పెరిగాం. వట్టివాగుడుకాయ. అన్నిట్లోనూ నాకంటే వీడే ఫస్ట్. ఒక్క మ్యారేజీ విషయంలో తప్ప. అదృష్టం కలిసొచ్చింది. ఫారిన్ వెళ్లాడు. ఇప్పుడు ఫారిన్‌లో పేరుపొందిన సైకియాట్రిస్ట్'' అంటూ సుధీర్‌ని పరిచయం చేశాడు కార్తీక్.

''కొత్త పెళ్లికొడుక్కి ఉండాల్సిన చురుకుదనం, ఆనందం నీలో కన్పించడం లేదు. నీ భార్య పూర్ణిమ కూడా డల్‌గా ఉంటోంది. ఏం జరిగిందో చెప్పరాదా'' అన్నాడు సుధీర్.

''చాలాకాలం తర్వాత వచ్చావు కదా. అందుకే నీకలా అనిపిస్తోందంతే'' నేల చూపులు చూస్తూ అన్నాడు కార్తీక్.

''ఒరేయ్! నేను సైకియాట్రిస్ట్‌ని అనే సంగతి మరచిపోతున్నావు. నీ మనసులో ఏముందో ఆ మాత్రం తెలుసుకోలేనా. ఇంకా బుకాయించకుండా అసలు సంగతేంటో చెప్పు'' సీరియస్‌గానే అడిగాడు సుధీర్.

''అమ్మకు నేనంటే ప్రాణం కదా. అమ్మ ఆరోగ్యం బాగాలేనప్పుడు నేను మాత్రం సంతోషంగా ఎలా ఉండగలను'' జరిగిందంతా వివరించాడు కార్తీక్. దీర్ఘాలోచనలో పడ్డాడు సుధీర్.

''పెళ్లయి ఏడాది తిరక్కుండానే నీవు పుట్టడం, చిన్నాన్న కారు ప్రమాదంలో చనిపోవడం జరిగిందట. ఏ కోరికలు తీరకుండానే పిన్ని జీవితం మోడువారింది. చీకట్లో చిరుదీపంలా నిన్ను చూసుకుని బ్రతుకుతోంది. నిన్నటిదాకా అమ్మకొంగు పట్టుకుని తిరిగే నీవు ఇప్పుడు మరొకరి కొంగు పట్టుకుని తిరగడానికి అమ్మ మనసు ఒప్పుకోవడం లేదు. తనకు తీరని కోరికలు తన ఎదుట వేరొక స్త్రీ పొందుతుంటే ఓర్చుకోలేకపోతోంది. అందుకే అటువంటి దృశ్యాలు చూస్తే చాలు మానసిక సంఘర్షణలకు లోనై పూనకం వచ్చినట్టుగా వూగిపోతోంది అమ్మ. అంతకు

మించి అమ్మకు మరే జబ్బు లేదు. దీనికి పరిష్కారం నేనే ఆలోచిస్తాలే. నీవు ర్భయంగా ఉండు'' అన్నాడు సుధీర్.

''నేనా పెళ్లి పెటాకులు లేనివాని హోటల్ తిండి తిని ఎలా తయారయ్యానో ాశావుగా. అందుకే కొంతకాలం నాతోపాట ఫారిన్‌లో ఉండు. స్థలం మారితే నీ ఆరోగ్యం ాడా కుదుటపడుతుంది. నీవుతిరిగొచ్చేసరికి పండంటి బాబును నీకు అందిస్తాడు కార్తీక్. తరువాత మనుమడితో హాయిగా కాలక్షేపం. నామాట కాదనకు పిన్నీ'' అంటూ వద్దన్నా వినకుండా శారదమ్మను ఫారిన్ తీసుకెళ్లాడు కార్తీక్.

కాలచక్రంలో ఏడాది గడవడం ఎంతసేపు. శారదమ్మ ఫారిన్ నుండి తిరిగొచ్చింది. ఇప్పుడు మనవడితో ఒకటే హడావిడి. ఏ ఆలోచనలకూ అ శమే లేదు.

కార్తీక్ పూర్ణిమలు సుధీర్‌ను తలచని రో లేదు. కొడుక్కి సుధీర్ అని పేరు పెట్టి రు తీర్చుకున్నారు.

**-టి.రామాంజనేయులు**
(హొలహ

# దీపావళి కా ుక

కోటీశ్వరుడైన రావుగారి గారా కూతురు రమకు, మరో కోటీశ్వరుడైన క ేశ్వరరావు కొడుకు రాజీవ్‌తో పెళ్లి కుదిరింది. ంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. రాజీవ్ విదే ల్లో చదివొచ్చాడు. డబ్బు మనిషి కాదు. పెళ్లిలో ాడా ఏమీ వద్దన్నా రావుగారి బలవంతానికి కొన్ని ంఛనాలను అంగీకరించాల్సి వచ్చింది.

పెళ్లయిన కొద్దిరోజులకే దీపా పండుగ. మొదటి దీపావళికి అల్లుడు, కూ ఇంటికి ఆహ్వానించారు రావుగారు. ''అ ఎందుకండి ఈ ఇన్విటేషన్లు. పండగ మా ఇంట్లోనే జరుపుకుంటే పోలా. కాదు కూడదంటే అలా సాయంత్రం ఇటువైపు వస్తాం'' అన్నాడు రాజీవ్.

''కూడదు బాబు. ఇన్ని పండుగలున్నా మొదటి దీపావళికి ప్రత్యేకంగా పిలవడంలోని అంతరార్థం ఏమిటో నీకు తెలుసా బాబూ? నాకూతుర్ని నీకు అప్పజెప్పాను. మీ ఇంటి వెలుగు అది. మీ జీవితం ఎల్లప్పుడూ దీపావళిలా అంటే వెలిగించిన దీపాల వరుసలా తేజోవంతంగా ఉండాలి. అలానే నవదంపతుల మధ్య ఏవైనా అపోహలు, కలతల కారణం జీవితాన చీకట్లు ముసిరి ఉంటే ఈ పండుగనా అత్తామామలతో, వదినా మరదళ్లతో, బావా రుదులతో సంతోషంగా, సరదాగా గడిపి ఆ చీకట్ల వెలుగురేఖలతో తరిమికొట్టాలని...'' వింటు రాజీవ్‌కి తాను అంగీకరించకపోతే ఆయన ర్ ఆగదని ''అలాగేనండి. పండుగకి వస్తున్నాం'' న్నాడు.

మసాజ్ చేయడానికి రామన్న, నీ పోయడానికి లక్ష్మమ్మ ఒద్దుమొర్రో అంటున్నా కుండా వేడి వేడి నీళ్ళు గుమ్మరించి అలవాటులేని ణం ఉసూరుమనిపించారు. పట్టణంలోనూ త్రైవాతావర ణాన్ని గుర్తుకుతెచ్చారు. ఎటు పో రమ తల తుడవడం కాస్త హాయనిపించింది రాజీ .

స్నానమైన వెంటనే కొత్తబట్టలు నా గు జతలు! రాజీవ్‌కల్లాగైనా మామగారి ఈ అర్భా లకు నప్పి చెప్పాలనిపించి మనసు గట్టిపరుచుకుని అందులో ఏ ఒక్కటీ నచ్చలేదు అని తిప్పికొట్టాడు. అయితే జానపద సినిమాల్లో మంత్రం వేసినట్టుగా మరిన్ని జతలు ప్రత్యక్షమయ్యాయి. అవి కూడా తిప్పికొడితే అల్లుడికి బట్ట నచ్చలేదేమోననుకుని

బామ్మరిది డైమండ్ రింగ్ అంటే, అత్తగారు ప్లాటినమ్ వాచీ అన్నారు. అలా ఒకటి వెంట మరొకటి. ద్రౌపదికి కృష్ణుడు చీరమీద చీర ఇచ్చినట్టుగా ఒకటి వెంట ఒకటే కానుకలు.

రాజీవ్‌కు ఏం చెయ్యాలో తోచక ''చూడండి మామగారు. నాకీ కానుకలేవీ అక్కర్లేదు'' ఖరాఖండిగా చెప్పాడు.



అల్లుడికి కోపం వచ్చిందని గ్రహించిన రావుగారు చిన్నబోయిన మొహంతో చెక్‌బుక్ తెచ్చారు. ''ఎంతకు చెక్ రాయమంటావు బాబూ; నీకు నచ్చింది కొనుక్కుందువు గాని'' అన్నారు వినమ్రంగా.

రాజీవ్ కోపం తారాస్థాయికి అందుకుంది. అయినా వెంటనే కంట్రోల్ చేసుకుని ''మామగారూ! ఈ నా ప్రవర్తనను మీరు తప్పుగా అంచనా వేస్తున్నారు. నేను కానుకలు వద్దంటున్నది ఇంతకంటే విలువైన కానుకలు కావాలన్న ఉద్దేశ్యంతో కాదు. వద్దని మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించగలరు. మీరు చెప్పినట్టుగా పండుగలకు కొన్ని అర్థాలు వుండవచ్చు కానీ నా మటుకు నాకు పండుగలు కేవలం అందరూ ఒకచోట కలిసి తమ సమస్యలను, బాధలను కాసేపైనా మరచి ఆనందంగా గడపడానికి అనిపిస్తుంది.

మీరు ఉన్నవాళ్ళు ఇవ్వగలరు. లేనివాళ్ళు ఏం చెయ్యగలరు? ఒకరు ఈ పండుగకు ఇది పద్ధతి, ఇలా పెట్టుపోతలు చెయ్యాలి అనుకుంటే ఇం కరు కూడా దాన్ని అనుసరించాల్సి వస్తుంది బల తంగానైనా.

అసలు ఈ కానుకలివ్వడానికి కారణం కొత్త పెళ్లయిన దంపతులు వారికి కావలసిన వస్తువుల టిని సమకూర్చుకోగలరో లేదోనని వారికి అత శ్యకమైన వాటిని వారిని చిన్నబుచ్చక కాను రూపంలో ఇచ్చి కాస్త చేదోడు వాదోడుగా ఉండ నికి అనిపిస్తుంది, కానీ నా పరిస్థితి అలా కాదు. కానుకలివ్వడం పద్ధతన్పిస్తే మీ అసంతృప్తి కలగకుండా ఏదేని చిన్న కానుకను ఇచ్చి ఆచార పాటించవచ్చుగా'' ముగించా రాజీవ్.

అప్పుడన్పించింది రావు దంప లకు అల్లుడి మాటల్లో వాస్తవము దని. కట్నాలు, కానుకలు చట్టవి ద్ధమైన ఈ కాలంలో అల్లు డిమాండ్ చేయకపోయినా బల తంగా తామే అందిస్తూ తప్పుచే న్నామేమో అన్పించింది. రా మంచి అబ్బాయి. ఆశపరు కాదు. తమలాంటి డబ్బు గలవా ఈ పద్ధతిని తమకు తెలియకుండా ప్రోత్సహిస్తూ లేనివారికి లేనిపోని సమస్యలను తె పెడుతున్నామేమో . అందుచేతనే రావుగారు మరో మాట్లాడక అల్లుడి అభిప్రాయాలతో ఏకీభవించారు. ''ఏవండీ! లేవండీ బస్‌కెళ్లాలి. రేపే పండుగ. ఆలస్యమైతే బస్ మిస్ అవుతుంది.'' భార్యామణి కేకలకు రాజీవ్‌కు మెలకువ వచ్చింది. అయితే ఇది కలన్నమాట. అయినా తనలోని మనిషి ఇంత ఉదారంగా ఆలోచిస్తాడన్నమాట. 'తాను కూడా కలలోగా కానుకలేవీ వద్దంటే' ఓ క్షణమన్పించినా వెంటనే పండక్కు మామగారు ఇస్తానన్న స్కూటర్ గుర్తుకురాగానే అప్పనంగా వచ్చే స్కూటర్ మీద తనని, రమని జంటగా ఊహించుకున్న రాజీవ్‌లోని సగటుమనిషి 'అయ్యబాబోయ్! కల కలగానే మిగిలిపోనీ' అనుకున్నాడు.

**-రోహిణీసత్య** (బెంగుళూరు)